# పట్టు పరికిణీ



**కొండ ప్రాంతంలోని గోవిం దాపురం నిద్రలేచే సమయం. కన్నులు నిమురుకుంటూ అందరూ లేస్తుండగా, ఒక్క రాధ మాత్రం నిద్రలోనే ఉంది.**

**వెండలోని గంటల శబ్దానికి అనుగుణంగా, రంగయ్య హరినామ సంకీర్తన పాడుతున్న శబ్దం శ్రావ్యంగా వినిపిస్తోంది.**

ఊరిలోకి వస్తున్న గుర్రపు బండి చప్పుళ్లు, పీచు మిఠాయి బండి వాడి అరుపులు, పిల్లల హడావుడి – అన్నీ కలిసి గోవిం దాపురం చిత్రాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతున్నాయి.

ఊరికి నడిబొడ్డున చిన్న ఇంటి ముందు, అమాయకత్వం నిండిన చిన్న పిల్ల ఆడుకుంటోంది. తన పేరు రాధ. ఆమె చేతిలో పట్టు పరికిణీ. బామ్మ గారిని ఒప్పించి పట్నంలో తనకు నచ్చిన రంగులో కొనిపించుకున్న పరికిణీ అది.

తన చుట్టూ చుట్టుకుని అటూ ఇటూ తిరుగుతూనే ఆనందిస్తోంది రాధ. పరికిణీ చూసి మురిసిపోతుంది. ఆనందంగా నవ్వుతుంది. పరికిణీని గట్టిగా పట్టుకుని పరుగులు తీస్తుంది. పరికిణీ అంచుల్లో ఒదిగిన అద్దాలతో మెరిసిపోతున్న సూర్యకాంతిలో ఇంద్రధనస్సులా మెరిసింది.

అందులో తన ముఖం చూసి నవ్వుకుంది. ఆ నవ్వు గ్రామమంతటా వినిపించింది. గ్రామంలో పండుగ సందడి మొదలైంది. అందరూ కొత్త బట్టలు వేసుకుని, దైవానికి తమ కొర్కెలు విన్నవించుకునేందుకు గుడికి వెళ్తున్నారు. అందులో రాధ కూడా ఉంది. అందరికీ తన పరికిణీ చూపిస్తూ, నాన్నమ్మ చేతులు పట్టుకుని ముందుకు సాగిపోతుంది.

పగలంతా, పరికిణీని చూపిస్తూ అందరితో సరదాగా గడిపేసిన రాధ అలసి సోలసి నిద్రలోకి జారుకుంది. కలలో తన పరికిణీతో ఇంద్రధనస్సుపై కూర్చుని తన నాన్నమ్మతో కబుర్లు చెప్పుకుంటూ, చందమామకు తన పరికిణీ చూపిస్తూ, కవ్విస్తుంది.

కలలో నుండి మేల్కొన్న రాధకు, తన చేతిలోని పరికిణీ సాధారణంగానే కనిపిస్తుంది. కానీ, ఆమె మనసులో మాత్రం, ఆ పరికిణీ ఒక అపురూపమైన వస్తువుగానే ఉంది.

కాలంతోపాటు రాధ ఎదిగింది. ఆమె మనసులో పరికిణీ ఒక మధురమైన జ్ఞాపకాన్ని మిగిల్చింది. నేటికీ తన గదిలో పరికిణీ కొరకు కొంత స్థలాన్ని కేటాయించే అంత మక్కువను పెంచుకుంది. నాన్నమ్మ

**పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం, నీరు ఆదా చేయడం లాంటివి చేసి మన గుండె గ్రామాన్ని పచ్చగా ఉంచేందుకు తన వంతు కృషి చేసింది.**

జ్ఞాపకాలను పరికిణీతో ముడివేస్తూ, రాధ చిన్నప్పటి నుండి చదువుల్లో మేటి. పాఠశాలలో ఎల్లప్పుడూ తొలి స్థానం సాధించేది. కేవలం చదువు మాత్రమే కాదు, ఆటల్లోనూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేది. వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ.. ఇలా ఏ ఆట అయినా ఆడటానికి ఆమె ఎప్పుడూ సిద్ధంగా ఉండేది.

రాధకు పెద్దల పట్ల గౌరవం అధికం. తన కంటే వయసులో పెద్దవారిని గౌరవిస్తూ అందరి ఆశీస్సులు అందుకుంటుంది. ఎల్లప్పుడూ పెద్దల మాట వినడానికి సిద్ధంగా ఉంటుంది. పెద్దలను ఎలా గౌరవించాలో అనేక పర్యాయాలు నాన్నమ్మ నుండి అడిగి తెలుసుకుంది. పెద్దల అనుభవాలు మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి అని నమ్ముతుంది. తన కుటుంబం నుండి తాను నేర్చుకున్నది తన తోటి వారికి వివరిస్తుంది.

పెద్దయ్యాక రాధ తన చదువును కొనసాగిస్తూనే, సమాజ సేవలోనూ చురుగ్గా పాల్గొనేది. గ్రామాల్లోని పిల్లలకు చదువు చెప్పడం, పేదలకు సహాయం చేయడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొనేది. తనలోని నాయకత్వ లక్షణాలను గుర్తించిన రాధ, జిల్లా కలెక్టర్‌గా ఉండాలనే తీర్మానం చేసుకుంది.

కష్టపడి చదివి, ప్రభుత్వ పరీక్షల్లో ఉత్తీర్ణులై రాధ తన కలను సాకారం చేసుకుంది. ఒక జిల్లాకు కలెక్టర్‌గా నియమితురాలైంది. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా తన లోని ఆట స్ఫూర్తిని మరచిపోలేదు.

జిల్లాలోని విద్యార్థులలో క్రీడలపై ఆసక్తి పెంచడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది. ప్రతి శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ వద్ద క్రీడా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలతో కలిసి ఆడేది. తన స్నేహితులతో కలిసి గ్రామంలో చిన్నపాటి గ్రంథాలయం ఏర్పాటు చేసింది. పోటీ పరీక్షలకు కావాల్సిన ఎన్నో పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచింది.

పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం, నీరు ఆదా చేయడం లాంటివి చేసి మన గుండె గ్రామాన్ని పచ్చగా ఉంచేందుకు తన వంతు కృషి చేసింది.

రాధ తన జీవితంతో నిరూపించింది, ఒక మనిషి ఏదైనా సాధించవచ్చు. కష్టపడితే అసాధ్యం అనేది ఏదీ ఉండదని. విద్య వినయంతో పాటు బాధ్యతలను నేర్పుతుంది.

నేడు రాధా ఎందరో యువతీ యువ కులకు ఆదర్శంగా నిలిచింది.



–రాము కోలా.
9849001201

## వర్షపు నీళ్ళలోనో

నేను లేవనని మృత్యువుతో పోల్చారు
నేను చచ్చానని సమాధిలో బంధించారు
నా పు(గి)ట్టినరోజు
శ్మశానానికి వచ్చి ప్రేమతో పూలెట్టి.
అయ్యో అక్కడలేను
రప్పల్లో రాళ్లకుప్పల్లో లేను
కూలిన గోడల్లో గోడల నీడల్లో లేను
కదలిక నా ప్రాణం చలనం నా ధ్యేయం.
అడ్డంకుల్ని అధిగమించి
మార్గం సుగమం చేసుకొని ప్రవాహమై
పరవళ్ళు తొక్కండి మీరు నదీజలంలా
స్ఫూర్తిదాయక ప్రస్థానం చేయండి మీరు
బీ(మో)ళ్ళనీ తడిపే ఏ వర్షపునీళ్ళలోనో
దాక్కొని వుంటాను నేను
కలుస్తాను నేను



–కోటం చంద్రశేఖర్
9492043348

## కాకెంగిలి తీపి

రక్త బంధం కన్న
పేగు బంధం కన్న
పోగు బంధం కన్న
స్నేహ బంధం మిన్న
ఆట పాటల్ల వడి
ఆకలి దప్పు లెరుగని
అమ్మ పిలుపుకు పలుకని
'కాకెంగిలి' తీపి పంచుకుని
ఆబాల గోపాలుర
చిగురు కబురుల చెలిమిని
ఏమని ఎంతని చెప్పాలి
స్నేహ బంధం విలువని
కుసుమాలు విరబూసే
ఆ దినకరుణి స్నేహ కిరణాలను
ఆ కలువల రాయుడి
జలతారు వెన్నెల వెలుగులను
నింగికి నేల కు నిచ్చెనలు వేయు
ఆ ఇంద్ర ధనుస్సు కూరిమిని
ఏమని పొగడుదు
కలిమి లేమిల యందు
కలిసి వుండే స్నేహమే కనువిందు
విశ్వ జగతి కి స్నేహమే ముందు
శాంతి సౌభాగ్యాలకు
స్నేహమే మందు



–పి.బక్కారెడ్డి
9705315250

## రైతులు-సేద్యాలు

బిగుతుగోచిగట్టి
బిగువైనబలముతో
దున్నుభూమిరైతు దృఢముగాను
ఎండవానయనక యెదలో నకోరిక
తీర్చగలడు చూడ తీరు ఘనము!.
గొర్రుపట్టిరైతు గుట్టులేకనుదున్ను
మడులుగట్టివడిగ మణులపంట
లెన్నొచెమటకోర్చి యెవ్విధి కష్టాలు
లెక్కలేకయుండి చక్కగాను!.
సేద్యమన్నబహుగ
స్వేద ముచిందించు
రైతుమేనురగిలి రాట్టుదేలు
హాలికులిలజూడ
యపరదే వుళ్ళును
నిక్కమైన మాట నేలపాట!.
దేశప్రగతికోరు దేదీప్యమానంగా
రైతులన్నయిలను రాజులేను
జగతి జనులకు చక్కగ తిండిని
అన్నదాతలిచ్చి హాయిగాను!.
హర్షకులునులేక యవనికే నష్టాలు
వారి మేలుకోరు వారుగొప్ప
అన్నిదానములలొ యన్న
దానముమిన్న
తెలిసి వాడుకొనుము తెలుగు బిడ్డ!



–డాక్టర్ గన్నోజు
శ్రీనివాసాచార్య
8555899493

## గురుతర లోకానికి రక్షనెట్లా..!

విద్యా గంధపు చెట్టును
విద్యార్థి లోక బాంధవులు
విస్తుపోయేలా ఆ....
విద్యార్థులు కోపమనే
రాక్షసత్వంతో ప్రవర్తించీ
కక్షతో మాటేసి
తక్షకుడిలా కాటేసీ
భక్షిస్తే... గురుతర లోకానికి
రక్షనెట్లా...!.
విధి నిర్వహణలోనున్న గురువుకు
విధిగా వినయంగా ఉండాల్సినోళ్ళే
వీధికుక్కల కన్నా ఘోరంగా
మీది మీదికొచ్చి కుమ్మేస్తే
మది గదిలో మనస్తాపమై
వదిలి పోయెను దివి నుండి తారలా..
ఆట పాటలతో ఉల్లాసంగా
పాఠాలు వల్లె వేయాల్సిన
మల్లెల మకరందాలు
ఊసరవెల్లుల్లా మారుతూ
ఉసురు తీస్తుంటే
ఎటు పోతుందీ లోకం...
ఏమై పోతారీ పిల్లలు....
వందన లేదు
దండన లేదు
ఓరిమి లేదు
కూరిమి లేదు
కోరికలతో కోపాలతో
మితి మీరిపోతూ
మతి పని జేయక
మసిబారే పనులు జేస్తూ
మోసగిస్తేట్లా...!
మోసపోతెట్లా..!!



–కొక్కె రాములు
9985341992

## పుస్తక పుటలు

పుస్తకంలోని పుటలది
ఒక క్రమశిక్షణ
తెరిచినపుడైనా
మూసి వుంచినపుడైనా
క్యూలోనే నిలుచుంటాయి
మొదటి పుట బాల్యం నుండి
పెరుగుతూ ఎదుగుతూ
నుదుటున సంఖ్యల రాతతో
చివరికి మృతి భ్రాంతి కలిగిస్తుంది
పుట పూర్తికాగానే కనులు
పచ్చజెండా ఊపితేనే
వ్రేళ్ళు
పుటల బండిని నడిపిస్తాయి
పుస్తకాలకి కూడా
చావూ పుటుకలు
మరణించకుండా
చిరకాలం బతికుండే
పుస్తకాలు కొన్నే!.



–మాధవీసనారా
8639491246

నాటి తరం వారి కథలు నేటి తరానికి
**కథల వంతెన**

1999లో రాసిన కథ

# కాలం మారకపోతుందా?

## –మాటేటి శ్రీరామారావు

పట్టాభిరామారావు గారి ఇంటికి మామిడాకు తోరణాలు అలంకరించబడి ఉన్నాయి. ఇంటి ముందు తాటాకు పందిర్లు వేసారు. బంకుల్లో షామియా నాలు వేసి ఉన్నాయి. పెండ్లి కళ ఉట్టి పడుతున్నది.

భార్య రమణమ్మ హడావుడిగా కంగారు, కంగారుగా నుదుటి మీద జాలు వారుతున్న స్వేద బిందువులను తుడుచుకుంటూ వచ్చి, భర్తతో ఏమండి, పేపర్ చదువుకుంటూ కూర్చుంటే కాల చక్రం ఆగుతుందానండి!

సమయం సందర్భం ఉండాలి కదండీ. ముహూర్తం సమీపిస్తోంది. పురోహితులు పేరయ్య శాస్త్రీగారు ఇంకా రాలేదు. అబ్బాయి తరపు వాళ్ళంతా బస్సులో వస్తున్నామని మార్గ మధ్యమంలో ఉన్నామని ఇంతకుముందే కదా ఫోన్ చేసారు. మన కూతురు పెళ్ళికి కూడా మనలో చలనం లేకుంటే ఎలాగండి? మన అమ్మాయి ప్రవల్లికను పెళ్ళి కూతురుగా ముస్తాబు చేస్తునే ఉన్నారు. పెళ్ళి వారిని రిసీవ్ చేసుకునేందుకు ఎదుర్కోలు కార్యక్రమం ఉంది కదా! బాజాభజంత్రీవారు వచ్చి మంగళవాయిద్యాలు మోగించడానికి సిద్ధంగా ఉన్నారు. పెళ్ళి వారిని రిసీవ్ చేసుకునేందుకు 'ఎదుర్కోలు' కార్యక్రమం ఉంది కదా! శాస్త్రిగారికి కబురు పెట్టించండని గబగబా ఆవేశంతో రుస రుసలాడుతూ పెళ్ళి పనుల్లోకి ఉపక్రమించింది.

పట్టాభిరామారావు గారు తెలంగాణా (నైజాం)ను నవాబులు పాలించిన కాలంలో జాగీరు ప్రాంతంలో తహశీలు కచేరీలో గిర్దావర్ (రెవిన్యూ ఇన్స్‌పెక్టర్)గా పేష్కార్ (సూపరింటెండ్)గా అంచెలంచెలుగా ఎదిగి పదోన్నతిపై తహశీల్దారుగా పనిచేసారు. ఆ రోజుల్లో, హోదా, డాబు, దర్పం, అధికారం, ఆడంబరం, కీర్తి ప్రతిష్ఠలు, అంబరాన్నంటేవి. ఆయన తలచుకుంటే కో, అంటే కోటి బ్రహ్మణులు వచ్చేవారు. కాని ఆయన ఇంటి విషయాలలో, సంసారిక జంఝాటాలలో తలదూర్చేవారు కాదు. తరచూ, తోటి అధికారులలో ధావత్, ఝాఫత్ (విందు వినోదాలు)లలో విలాసవంతంగా మునిగితేలేవారు. వారి వేషభాషలు కూడా ముస్లిం సంప్రదాయానికి వై ఉండేవి. లోపల కమీజు పైన షేర్వాణి తొడిగి ధోతి ధరించి తలకు కుచ్చు రూమీ టోపి, పాదాలకు బూట్లు ధరించేవారు. ముఖానికి మాత్రం హిందూ సాంప్రదాయకంగా తిలకధారణ చేసుకునేవారు.

ఎట్టకేలకు కుటుంబ సభ్యుల పట్టుదలతో బంధు వర్గాల ప్రోద్భలంతో, తహశీల్దారు గారి పలుకుబడిలో షాన్‌దారే, చెమక్ చెమక్‌లలో

**ఆనాడు ధనార్జన కుటుంబ పోషణకు, జీవన మనుగడకే తప్ప, ఒక పిచ్చి వ్యామోహంగా సభ్యసమాజ అసహ్యించుకునే వికృతరూపంగా మారలేదు.**

ప్రవల్లిక పెండ్లి మహోజ్వలంగా జరిగి తోడైన దాంపత్యంలోకి సహజీవన సౌరభంలోకి వెళ్ళి ఒక ఇంటి కోడలైపోతుంది. పట్టాభిరామారావుగారి కుమారుడు రఘురాంకి డెబ్బయేళ్ళ ప్రాయంవాడు ఆయన ఒకనాడు ఆయన భార్య ఆరాధ్యలో ఆనాటి జాగీరు కాలం నాటి పరిస్థితులు ఇప్పటి వర్తమాన పరిస్థితులు బేరీజు వేసుకొని పాత జ్ఞాపకాలలోకి వెళ్తూ ముచ్చటిస్తున్నాడు. ఆనాడు ధనార్జన కుటుంబ పోషణకు, జీవన మనుగడకే తప్ప, ఒక పిచ్చి వ్యామోహంగా సభ్యసమాజం అసహ్యించుకునే వికృతరూపంగా మారలేదు. ఈ రోజుల్లో ఆదాయాలకు మించిన ఆస్తులు కబలిస్తున్నారు. కొందరు కర్మచారుల అక్రమ సంపాదన, అవినీతి భాగోతం ప్రజాధనం దుర్వినియోగ దురంతాలు కటకటాల పాలౌతున్న కఠోర సత్యాలు లెక్కకు మిక్కుటంగా ఉన్నది.

ఇంతలో రఘురాం కుమారుడు ఆవేదన్ వచ్చాడు. అమ్మనాన్నల సంభాషణలలో కల్పించుకొని, నాన్నా! అమ్మతో తర్క, వితర్కాలు దీర్ఘసమాలోచనలు చేస్తున్నారేంటి నాన్నా! ఏమిటి విశేషం.

తర్కాలు లేవు వితార్కాలు లేవురా నాయనా! ఈ రోజుల్లో పరస్పర విశ్వాసాలు తగ్గి, కుట్రలు, కుతంత్రాలు వంచనలు, రాజ్యమేలుతు న్యాయనే బాధ పునరాలోచనలోకి తీసుకువెళ్ళిందిరా!

ఇంతలో కొడుకు ఆవేదన్ కల్పించుకొని, ఇంతేకాదు నాన్నా! 63 స్వాతంత్ర్య దినోత్సవాలు చేసుకొని దేశం ఎంతో వేగంగా పురోగమిస్తున్నా అంతే వేగంతో సమస్యలు చుట్టుముట్టుతున్నాయి. భారతదేశాన్ని ప్రపంచ దేశాలో కెల్లా తలమానికంగా నిలపడం ఎట్లా?

నేను పోస్టుగ్రాడ్యేషన్ చేసి "ఐదు" సంవత్సరాలుగా ఉద్యోగాన్వేషణలో ఉన్నా అగ్రకులస్తుడనని రిజర్వేషన్లు అడ్డొస్తున్నాయి. మతాలు, కులాలు ప్రసక్తి లేని లౌకిక రాజ్యం మనది. కులాతీత, మతాతీత రాజ్యంలో అందరూ సమానమే. విదేశాల తరహాలో విద్యా ప్రావిణ్యతను బట్టి, పనితనాన్ని బట్టి, చురుకుతనం, నైపుణ్యతను బట్టి మన దేశంలో కూడా కుల ప్రసక్తి లేకుండా ఉద్యోగాలివ్వాలి. అన్ని కులాలకు సమాన ప్రాతిపదిక కల్పించినప్పుడే, సర్వసమానత్వం, సౌభ్రాతృత్వం, మతాతీతకులాతీత లౌకిక రాజ్యం ఏర్పడుతుంది అని"ఉపన్యాసమిస్తున్నారు.

తండ్రి కల్పించుకొని, ఏరా ఆవేదన్ నీ ఆవేదనంతా గంగానదీ ప్రవాహంలా ప్రవహింపజేస్తూ గంభీరోపన్యాసం చేస్తున్నావు. కాల గమనాన్ని గమనిస్తూఉందాం. విధి బలీయమైనది. రాబోయే కాలంలోనైనా సర్వజనులు సుఖ సౌభ్రాలను అనుభవించే శుభదినాలను చకోరపక్షిలా వీక్షిద్దాం అంటూ తండ్రి పట్టాభిరామారావు గారు ముగించారు.

*(జ్వలిత సంపాదకత్వంలో వెలువడిన "ఖమ్మం కథలు" నుండి...)*

## జీవితంలో....

పువ్వులా బ్రతకాలోయ్ నవ్వులూ చిందాలోయ్
పొంకాలు ప్రదర్శించాలోయ్
పరిమళాలు ప్రసరించాలోయ్
అందాలను ఆలోకింపచేయాలోయ్
ఆనందాలు అందేటట్లుచూడాలోయ్
కాంతులు వెదజల్లాలోయ్ కన్నులు తెరిపించాలోయ్.
సుకుమారంగా ఉండాలోయ్ సున్నితంగా మెలగాలోయ్
రమ్యంగా కనిపించాలోయ్ సౌమ్యంగా ప్రవర్తించాలోయ్
రంగులు చూపించాలోయ్ చెంగులు వేయించాలోయ్
హంగులు కలిపించాలోయ్ పొంగులు ప్రదర్శించాలోయ్.
సుర్యునిలా కిరణాలు వెదజల్లాలోయ్
జగతినెల్లా జాగృతము చేయాలోయ్
చంద్రునిలా పిండివెన్నెల కురిపించాలోయ్
చల్లదనంతో ప్రాణుల సంబరపరచాలోయ్
ఉయ్యాలలూగాలోయ్ సయ్యాటలాడాలోయ్
మకరందము ముట్టచెప్పాలోయ్ మదులను మురిపించాలోయ్.
పిందెలు తొడిగించాలోయ్ ఫలాలు పండించాలోయ్
ప్రకృతిని తలపించాలోయ్ పురుషుడిని పరవశపరచాలోయ్
ఎంతకాలం బ్రతికావని లెక్కకాదోయ్
ఎంతబాగా జీవించావనేది ముఖ్యమోయ్
ఏమిచేసినా ఫలితాలు ఇవ్వాలోయ్
ఎక్కడకేళ్ళినా గుర్తింపు పొందాలోయ్.
గమ్యాలను చేరుకోవాలోయ్ సుఖాలను అనుభవించాలోయ్
విజయాలను అందుకోవాలోయ్
జీవితాలను సఫలంచేసుకోవాలోయ్
ఆనాడే బ్రతుకు అందాలమయము ఆనందభరితము
అప్పుడే జీవితము సార్ధకము సంపూర్ణము.



–గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్
సెల్: 7981616630

## వదులుకో

వెలుతురు కావాలంటే
చీకటిని వదులుకో
పుణ్యం సంపాదించడానికి
పాపాత్ముల తోడు వదులుకో
ఊబకాయం తగ్గడానికి
కొవ్వును వదులుకో
పని వొత్తిడి తగ్గించుకోవడానికి
కొంత పని ని వదులుకో
ఆరోగ్యంగా బ్రతకడానికి
అనారోగ్యం కలిగించేవి వదులుకో
శాంతిగా బ్రతకడానికి
అశాంతి కలిగించే కార్యాలు వదులుకో
సమాజంలో గౌరవం పొందాలంటే
అగౌరవం కలిగించే పనులు వదులుకో
చదువు రావాలంటే
సోమరితనం వదులుకో
భార్య నీతో వుండాలంటే
ప్రియురాలిని వదులుకో
మిత్రులు కావాలంటే
శత్రుత్వం వదులుకో
ప్రేమ పొందాలంటే
పగను వదులుకో
గురుకృప కావాలంటే
అహంకారం వదులుకో
జ్ఞానం కావాలంటే
అజ్ఞానం వదులుకో



–ఎస్ . ఎమ్ . షరీఫ్
సెల్:9618045319

## ఏకాకి వలపోత!

ఒంటరి పక్షుల్లెక్క జంటై గట్టెక్కితే,
ఆరోజు సాయంత్రానికి,
నెత్తి మీద కట్టెలయి బయల్దేరద్దుము
మోరీలని సాపు చేసిన ఆ చేతులే,
పచ్చి కట్టె మోపులని కట్టిన ఆ చేతులే
ఈరోజు లేకుంటయినయ్!
కాళ్ళకి సెప్పులు లేని రోజులల్ల గూడా,
గట్టెక్కి దిగిన ఆ కాళ్ళే,
ఇయ్యాల తొక్కితే
ఇరిగే ఎండు తొగరి కట్టె లయినయంటే,
తెలవకుంటనే నా కంట్ల నుంచి,
మా ఊరి మల్లన్నాగు పారినట్టయింది.
ఎన్ని జెప్పుకున్నా, ఎంత ఏడ్సినా,
నా వలపోత ఆగునా? నా సుశీల తిరిగొద్దునా?.
అయిషిల ఎండకు ఎండొచ్చి,ఇంట్ల దీపం పెట్టేది
అవ్వగారింటికి పురుడుకు పోతే,
నన్నిడిచిపోయినందుకు కంట నీరు పెట్టుకుంది.
"నీ మొగునికేం చాతనైతదే మోరీలు తీసుడు తప్ప"
అని చిన్నక్క ఎక్కిరిస్తే,
నేనచ్చి సముదాయించిందాక
బుక్కెడు బువ్వ నోట్ల పెట్టకపోయింది.
మా యవ్వ అర్ధాంతరంగా పోయిందని,
పోని దుఃఖంల నేనుంటే,
మందపువ్వసొంటి మొఖంతోని,
నా గడపల అడుగుపెట్టి,
బంతిపువ్వసొంటి తోటబెంచిన
నువ్వియ్యాల లేవంటే,
మన బిడ్డ పురిట్లనే పొయ్యిందంటే,
బొందలు తొవ్వి తవ్వి మా అయ్య,
ఆ బొందల్నే పడి సచ్చినట్టే,
తట్టుకోలేని నా గుండె –
నా మెడనే దూలంగజేసి
నా ఊపిరిని కాస్తా
ఊదేసినట్టయింది!



–బాలాజీ పోతుల
8179283830

## ప్రేమంటే ఇదేరా...

తన తొలిచూపుతో
నా మనసుపై విసిరిన వలపు వల
తన ముద్దు మాటలతో
నా చెవులను తాకిన తీయని తేనె అల
తన మెత్తని స్పర్శతో
నా మేనిలో చెలరేగిన సంవేదనల జ్వాల
తన కళ్ళ కాంతిలో నా కళ్ళు చూసిన కమ్మని ఊహల కల
తన వెచ్చని కౌగిలిలో నా మెడ చుట్టూ అల్లుకున్న
ఆ చేతుల సుకుమార సుమమాల
తన ఊపిరి ఊయలలో ఊగుతుండగా
నిశ్శబ్దాన్ని చీలుస్తూ చెవులకు సైతం వినిపించే
నా ఉద్రేకాల హృదయ స్పందనల గోల
తానే నేనై నేనే తానై ఇద్దరమొకటై పెనవేసుకున్న
ఆ క్షణం స్వర్గపు అంచులకు చేర్చిన ఉద్రూతల ఊయల.
ఇదంతా ప్రేమేనా..
ప్రేమంటే ఇదేనా...
రోజుకు పదిసార్లు దాహం వేస్తుంది
నీరు తాగితే అది తీరుతుంది
రోజుకి మూడుసార్లు ఆకలేస్తుంది
ఆహారం తీసుకుంటే అది తీరుతుంది
ఒక పూట తిన్న పదార్థం ఇంకో పూటకు రుచించదు
కొత్తదనం కోరుకుంటుంది.
ఆకలి దాహం నిత్యం వెంటాడుతాయి
కానీ పదార్థంలో పానీయంలో
కొత్తదనాన్ని అనునిత్యం కోరుకుంటాయి.
మనం అనుకుంటున్న ఈ ప్రేమ కూడా అంతే..
ఇది మనస్సుతో మనస్సు తీర్చుకునే ఆకలి
దేహంతో దేహం తీర్చుకునే దాహం.
ఒక మనసు ఎన్నో మనసులపై మనసు పడుతుంది
ఒక దేహం ఎన్నో దేహాలపై మోజు పడుతుంది.
అందుకే ఇది ప్రేమ కాదు ప్రేమ కానే కాదు.
ప్రేమ మన జన్మ కోసం
తాను పునర్జన్మ పొందే సాహసం చేస్తుంది
ప్రేమ మన ఆకలి తీరడం కోసం
తాను పస్తులు ఉండడానికైనా సిద్ధపడుతుంది
ప్రేమ మనం హాయిగా నిద్ర పోవడం కోసం
తాను నిద్రలేని రాత్రులు గడుపుతుంది.
ప్రేమ కష్టం అంతా తాను భరించి
సుఖాన్ని పూర్తిగా మనకే ధారపోస్తుంది.
ప్రేమ మనకు కలిగిన నొప్పికి తాను కన్నీరు కారుస్తుంది.
ప్రేమ మన విజయానికి తాను గర్వపడుతుంది
ప్రేమ మనకు అన్నీ ఇస్తుంది కానీ తిరిగి ఏమీ ఆశించదు.
ప్రేమంటే గౌరవం
ప్రేమంటే త్యాగం
ప్రేమంటే శ్రేయస్సు
ప్రేమంటే వీడని తోడు
ప్రేమంటే ఒక గొప్ప అండ
ప్రేమంటే ఒక గొప్ప మార్గదర్శనం
ప్రేమంటే గొప్ప ఆదర్శం
ప్రేమకు రూపం అమ్మ
ప్రేమకు రూపం నాన్న
ప్రేమకు రూపం గురువు
ప్రేమకు రూపం దైవం
ప్రేమకు రూపం తోబుట్టువు
ప్రేమకు రూపం భార్యాభర్తలు
ప్రేమకు రూపం బంధువు
ప్రేమకు రూపం స్నేహితుడు.
ప్రేమకు రూపం ప్రేయసి ప్రియులు.
ప్రేమంటే ఇదే రా..



– ఆదిత్య కైరంకొండ
8790771348





**ఆహ్వానం**

ఆంధ్రా యూనివర్శిటీ తెలుగు విభాగం
అరసం విశాఖ శాఖ సంయుక్త నిర్వహణలో
హరి వెంకట రమణ రచించిన బర్మాకేంపు కథలు
**పుస్తకావిష్కరణ సభ**
తేది : 22 ఫిబ్రవరి 2025 (శనివారం) ఉదయం 11 గంటలకు.
వేదిక : సమావేశ మందిరం, ఆంధ్రా యూనివర్శిటీ తెలుగువిభాగం,విశాఖ.
సభాధ్యక్షత : ఆచార్య జర్రా అప్పారావు
తెలుగు శాఖ అధ్యక్షులు,ఆంధ్రా యూనివర్శిటీ.
వక్తలు : జె.వి. సత్యనారాయణ మూర్తి
అధ్యక్షులు, వై.విజయకుమార్ మార్క్సిస్టు అధ్యయన కేంద్రం



ఆచార్య అన్నంశెట్టి ఈశ్వరమ్మ
తెలుగు శాఖ, ఆంధ్రా యూనివర్శిటీ.
ఉప్పల అప్పలరాజు
అరసం, రాష్ట్ర కార్యదర్శి.
బసు పోతన
కవి,అరసం.
సాయి వంశీ
ఎడిటర్, రేగిఅచ్చులు, హైదరాబాద్.
గూండ్ల వెంకటనారాయణ
పబ్లిషర్, రేగిఅచ్చులు, హైదరాబాద్.

పుస్తక సమీక్ష

# మెచ్చదగిన శతకం-పద్యామృత వర్షిణి

తెలుగు సాహిత్య కళాపీఠం వ్యవస్థాపకులు చిక్కా రామదాసుగారు పద్మశాలీయ వంశాన ప్రభవ మంది వస్త్రములనమ్ము వృత్తిలో బ్రదుకుచుంటి యిలను కష్టించు, నాదు సైకిలుయె సాక్షి, పద్య శారద కృప ధాత్రి వరలుచుంటినంటూ అరమరికలు లేకుండా రాసుకున్నవారి మాటల్లో నిష్కల్మషత్వం నిరూపితమవుతుంది. ఈ పుస్తకంలోని పద్యాల్లో చాలా వరకు సుభాషితాలుగా గోచరిస్తాయి. తల్లిదండ్రుల మించిన దైవమకట లేదు లేదని చెప్పుచున్నారేగానీ, ఆచరణలో అది శూన్యంబయ్యె అంటారు. కష్ట సుఖాలందూ, కలిమిలేములందు ఈ ఉర్విలోన మిత్రుడొక్కడే రక్ష అంటూ, ఇతరులను నమ్మడం వ్యర్థం అంటారు. ఎన్నో విషయాలను వారు స్వానుభవంతో తెలియజేసినట్లుగా తెలుస్తుంది. విషపు నవ్వువాడు, విర్రవీగెడివాడు, సొగసు నాదెయంచు సొక్కువాడికి అంత్యదశలో సర్వమూ అర్థమై తీరుతుందంటారు. సజ్జన



ప్రతులకు: చిక్కా రామదాసు
1-6-212/65/35,
ఈడబ్ల్యుఎస్ ఫేస్–I
ఎం.సి.హెచ్. కాలనీ,
వెస్ట్ పార్సిగుట్ట, ముసీరాబాద
హైదరాబాద్500 020

మైత్రియే జగతిలో ఎప్పుడైనా మన యశస్సును పెంపొందిస్తుందనీ, పరుల హితము కోరే నరుడివై మెలగాలనీ, అలా వుంటే లోకం మెచ్చుకుంటుంది అని చెప్పిన ఎన్నో హితోక్తులు సర్వదా గుర్తుంచుకోదగినవి. తప్పుచేసి నేర్పుగా తప్పించుకున్ననూ, ముందు ముందు దాని ఫలితం తెలిసిపోతుంది. లోకంలో రోజులన్నీ మనవి కావు పరుల కడుపుగొట్టి బ్రతుకలేము అంటూ ఆట వెలదుల్లో చెప్పుకొచ్చారు. వైద్యరంగంలో జరుగుతున్న విషయాలను వ్యంగ్యంగా ఎత్తిచూపారు. అమ్మ లేనివారికి 'ఆవు' అమ్మ అన్నారు. భోగభాగ్యాలు స్థిరమని పొంగబోకు, నీతిమార్గము, విడువకు, సత్కార్యాలు పుణ్యఫలాలను ఇస్తుంది అంటూనే నరునకు త్యాగగుణం అవసరం అన్న పద్యాలు ఆచరణ యోగ్యాలు. మందు మాకులే తిండి అయ్యిందట నేటి రోజుల్లో. మన సిరులకన్నా, గొప్ప తెలివికన్న, దైవ బలమే గొప్పదన్నారు. సర్వమతాలు ఒక్కటేనన్న సత్యంను మరో పద్యంలో నొక్కి చెప్పారు. చర్చి, గుడి, మసీదులు సర్వమూ దేవుని నిలయాలన్నారు. ఈ సృష్టిలో ఆలోచించి చూస్తే, వ్యర్థమైన వస్తువు ఒక్కటీ లేదన్నారు. మంచి వారినెపుడు వంచింప బోరాదు, చెడ్డ జనుల చెల్మి చేయబోకు, గుణము జూడుమంతే, కులములు చూడకు ఈ వసుధలో అన్న ఆటవెలది పద్యాలు భేషుగ్గా వున్నాయి. పండితులకే గాదు పాండిత్యం లేని సామాన్యులకూ తేలిగ్గా అర్థం అయ్యే రీతిగా వున్నాయి. తాను తెలంగాణ బిడ్డను, మిత్రవరుడ, ప్రథిత గుణుడను నా పేరు 'రామదాసు' అంటూ చెప్పుకొచ్చిన తీరు రామదాసు గారి స్నేహతత్వాన్ని ఇట్టే తెలియజేస్తుంది. తెలంగాణాలో పుట్టడం తన భాగ్యంగా చెప్పుకున్న రామదాసు తన పుణ్య ఫలమేనంటారు. సహస్ర పద్య కంఠీరవ, ధారణా వాచస్పతి, చిక్కా వారి నుండి మరిన్ని హితభాషితాలను మనం ముందు ముందు ఆశిద్దాం..



– డా।। పులివర్తి
కృష్ణమూర్తి,
సెల్: 99490 92761

